మినీకథ

# నారాయణుడి కోరిక

మా నారాయణ చాలా తెలివి కలవాడు. బుర్ర కలవాడు. పైసా పెట్టుబడి లేకుండా నెలకు కనీసం పదిహేనొందలు సంపాదించగల దిట్ట.

వాడి బుర్రనిండా అద్భుతమైన ఆలోచనలే. అటువంటి నారాయణ ఈ మధ్య అన్యమనస్కంగా వుంటున్నాడు. కారణం తెలియలేదు. 'వాడి కమీషన్ వ్యాపారం ఏమైనా దెబ్బతిందా?' అనే ఆలోచనా మాకు రాక పోలేదు. కారణమేమంటే పైసా అయినా ప్రోఫిట్ లేందే ఏ పనీ చేయడు మా నారాయణ. ఉదాహరణకి - ''సినిమాకు రెండు టిక్కెట్లు కావాలి తెచ్చిపెట్టగలవా నారాయణా'' అంటే అలాగేనని డబ్బు తీసుకొని సైకిలు వేసుకొని వెళ్ళిపోతాడు. టిక్కెట్లు ఎంత కష్టమయినా తెస్తాడు. కానీ మనం ఇచ్చిన డబ్బులకు లెక్కలో అతని కమీషన్ రానుపోను రిక్షా రూపాన వుంటుంది. ''సైకిల్ తీసుకెళ్ళావ్?'' అని అడిగితే ''పంచరయ్యింది. షాపులో ఇచ్చి వచ్చేటప్పుడు తెచ్చుకున్నాను. నడిచివెళ్తే సినిమా టిక్కెట్లు రావు కదా!'' అంటాడు. మనం ''అద్దె సైకిల్ మీద వెళ్ళచ్చు కదా!'' అని అడిగామనుకోండి. దానికి అరగంట ఉపన్యాసమిస్తాడు. ''పీక్ అవర్‌లో అద్దె సైకిల్స్ ఎట్లా దొరుకుతాయనుకొంటారు ... అయినా ఇంత నమ్మకం లేకపోతే టిక్కెట్లు తెమ్మన కూడదు ...'' ఇలా ... ఇలా ... మనకు మనం పశ్చాత్తాపం చెందేటట్లు చేస్తాడు. అతనికి డబ్బు ఇచ్చి, కమీషనిచ్చి తిరిగి పశ్చాత్తాపం పొందే గుండె ధైర్యం మాకు లేదు. అతనికి డబ్బులిచ్చేటప్పుడు కమీషన్ ఏ రూపాన వుంటుందో కూడా కొన్ని కొన్ని సందర్భాలలో మేం పట్టుకోలేక పోయాం. అంతటి అఖండుడికి వచ్చిన 'మానసిక వ్యథ' ఏమిటబ్బా!?!

అదేమంటే - అతను రోజూ సైకిల్, రిక్షా, కారు, బస్సు, రైలు వీటి మీద ప్రయాణాలు చేస్తుంటాడు కమీషన్ల వేటకై. అదే అతని వ్యాపారం మరి. అటువంటి ప్రయాణాలు చేసే సందర్భాలలో అతని 'రసికత'ను ప్రదర్శిస్తుంటాడు. అందమైన ఆడవాళ్ళ పక్కన చేరి పోజు కొట్టడం, లుక్స్ ఇవ్వడం, బాగా రష్‌గా వుంటే ఆనుకొని నిలబడ్డం ... ఇలాంటి చిన్న చిన్న గొప్ప గొప్ప పనులు చేస్తుంటాడు. ఇటువంటి సందర్భాలలో అతను కొన్ని కొన్ని చిన్న చిన్న ఛాన్సులు కూడా ఎవైల్ చేసుకొన్నాడు. తృప్తి పడ్డాడు కూడా. కానీ, ఈమధ్య అనవసరంగా 'రిక్షావాళ్ళ' మీద కారాలు మిరియాలు నూరుతున్నాడు. వాళ్ళు రాస్కెల్స్, ఇడియట్స్, రోగ్స్ ఇలా అతనికి వచ్చిన బూతు సహస్రనామార్చన రిక్షావాళ్ళ మీద అర్పించాడు. అందుకే - నేనంటే కాస్త గౌరవం చూపిస్తాడు కాబట్టే, లేదా నటిస్తాడు కాబట్టే

''ఏం! నారాయణా! ఏం జరిగింది! ఎందుకు రిక్షావాళ్ళ మీద అలా... విరుచుకు పడ్తున్నావ్? అసలేం జరిగింది. చెప్పు చెప్పు ...'' అని అడిగా.

దానికి నారాయణ ఇచ్చిన సమాధానం — ''రిక్షావాడి అదృష్టమేమని చెప్పను! ఎప్పుడైతే మన స్త్రీ జాతి వాడి సీటు మీద కూర్చోవడం మొదలెట్టిందో ... వాడు ... వాడు ... పొందే ఆనందం ఇంతా అంతా కాదు. మనకి అడుగడుక్కీ గోతులు వుండే రోడ్లు తప్ప లేని రోడ్లు వస్తే కనపడవు కదా! ఇంక - వాడి అదృష్టమేమని చెప్పను గురూగారూ!'' అన్నాడు.

వింటున్న మా అందరికీ అతని జవాబుతో తల కాయలు తిరిగాయి. ''వాళ్ళకు లేని బాధ నీ కెందు కోయ్?'' అన్నాను. ''వాళ్ళకు బాధలేకపోవచ్చు, కాని వాడికి ఆనందమున్నది కదా?'' అన్నాడు. ''మరీ అంత శాడిస్ట్‌గా మాట్లాడకు. వాడికి ఆనందం వుంటే వుండనీ! వాళ్ళిద్దరికీ లేని చింత నీ కెందుకు నారాయణా!'' అంటే -

''నేను ఇన్ని సంవత్సరాలుగా ఇంత కాలం ఎన్ని వేల కిలోమీటర్లు ప్రయాణం చేశాను. కానీ, నాకు వాడు పొందే ఆనందం దొరక లేదు. అటువంటి ఛాన్సు నా ప్రయాణాల్లో దొరకలేదు. దొరకదు. అందుకే ... నా వీక్‌నెస్‌కు ఒకటే మార్గముంది ... అది నా కోరిక కూడా!'' అన్నాడు.

మేమంతా ''ఏమా కోరిక?'' అన్నాం.

''రిక్షా తొక్కడం!'' అన్నాడు.

''ఈ ఊర్లో నీకంతా తెలుసు కదా! ఎట్లా తొక్కుతావ్?'' అని అడిగాం చాలా ఆశ్చర్యం నుంచి తేరుకొని.

''మారు వేషంలో —'' అనేసి సీరియస్‌గా వెళ్ళిపోయాడు. తర్వాత కొన్నాళ్ళకి కన్పడ్డాడు. చాలా ఆనందంగా వున్నాడు మరి. అతను అతని కోరిక కోసం రిక్షా తొక్కుతుంటే మరి అతని కమీషన్ రిక్షా ఎక్కే ఆడవారి డబ్బులా?

—ప్రషాడార్కే


GEET MALA GM CASSETTES

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీ పౌరాణిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకోండి

## పురాణకథల క్విజ్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ధారావాహికంగా ప్రచురిస్తున్న 'పురాణ కథలు' శీర్షికకు అనుబంధంగా పాఠకులకు ఆసక్తికరమైన క్విజ్ త్వరలో ప్రారంభిస్తున్నాము.

భారత, రామాయణాలు, పురాణ కథలు ఆధారంగా గీత్ మాల, విజయవాడ వారు యీ క్విజ్ నిర్వహిస్తున్నారు. ఈ 'పురాణ కథల క్విజ్'లో పాల్గొని అన్ని జవాబులూ సరిగా వ్రాయగలిగిన పాఠకుల నుంచి ప్రతివారం లాటరీ ద్వారా ఒక విజేతను ఎంపిక చేస్తాము. ఏ వారానికి ఆ వారం గెలుపొందిన పాఠకుడికి గీత్ మాలా వారు శ్రీ ప్రయాగ రామకృష్ణ చెప్పిన 'భారతంలో చిన్నకథలు' ఆడియో కేసెట్‌ను బహుమతిగా నేరుగా పంపుతారు.

- ఎడిటర్

'పురాణకథల క్విజ్' త్వరలో ప్రారంభం!